బంగ్లా యువతిని కస్టడీకి కోరుతూ పిటిషన్

నకిలీ పాస్‌పోర్టుతో భారత్‌లోకి అడుగుపెట్టిన బంగ్లా యువతి

సెక్స్ రాకెట్ గుట్టు రట్టు చేసిన పోలీసులు

నాంపల్లి కోర్టులు, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టు ఆధారంగా భారత్‌లోకి అడుగుపెట్టిన బంగ్లాదేశ్ యువతిని సంతోష్‌నగర్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను ఆమె నుంచి సేకరించేందుకు 5 రోజులపాటు తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ నాంపల్లిలోని 7వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ కోర్టులో గురువారం పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. బ్యూటీపార్లర్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికిన ఓ మహిళ బంగ్లాదేశ్‌కు చెందిన యువతిని హైదరాబాద్‌కు రప్పించింది. ఇక్కడికి చేరుకున్న బంగ్లా యువతిని విటులకు అప్పగించిన ఆ మహిళ డబ్బులు వసూలు చేసినట్టు గుర్తించిన పోలీసు అధికారులు సెర్చ్ వారెంట్‌ను ఉపయోగించి సదరు మహిళను అదుపులోకి తీసుకున్నారు. 19న బంగ్లా యువతిని కోర్టు ఎదుట హాజరుపర్చగా.. 14 రోజుల పాటు రిమాండ్‌కు విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మహి, గౌతం, షాహీన్, యాస్మీన్ సహాయంతో బంగ్లా యువతి హైదరాబాద్‌కు చేరుకున్నదని, ఆమెతో అక్రమ దందాను నడిపించినట్టు ప్రాథమిక ఆధారాలు సేకరించిన పోలీసులు.. పూర్తి సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని పట్టుకునేందుకు బంగ్లా యువతి ద్వారా సమాచారాన్ని తెలుసుకోవాల్సి ఉందన్నారు. బంగ్లా యువతి నుంచి ఓ సెల్‌ఫోన్, ప్రియాంక రాణీరాయ్ పేరిట నకిలీ ఆధార్‌కార్డు, నకిలీ పాస్ పోర్టులను అధికారులు సీజ్ చేశారు. ఈ ముఠా గుట్టు రట్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్టు కోర్టుకు వివరించారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి.. రాజా బహదూర్ వెంకటరామరెడ్డి

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

హిమాయత్‌నగర్,ఆగస్టు 22: సమాజానికి దివంగత మాజీ కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామరెడ్డి అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజా బహదూర్ వెంకటరామరెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో బహదూర్ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలోని బహదూర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో విద్య అవకాశాలు లేని సమయంలో విద్యా సంస్థలు, వసతి గృహాలను స్థాపించారని, ఎంతో మందికి విద్యను అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజా బహదూర్ వెంకటరామరెడ్డి అని కొనియాడారు. నిజాం కాలంలో నగర కొత్వాల్‌గా బాధ్యతలు చేపట్టి ఏక దాటిగా 14 ఏండ్లు పనిచేసి నిజాం ప్రభుత్వం మన్ననలను పొందారని గుర్తు చేశారు. భాగ్యనగరం నడిబొడ్డున మహిళల కోసం ప్రత్యేకంగా కళాశాల, హాస్టల్‌ను ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. విద్యార్థులు ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే రాజా బహదూర్ జీవితం ఆదర్శమని తెలిపారు. అనంతరం రాజా బహదూర్ వెంకటరామరెడ్డి పేరిట విధి నిర్వహణలో ఉత్తమ సేవలందిస్తున్న హైదరాబాద్, మీర్‌చౌక్ పీఎస్ డీఐ దిలీప్‌కుమార్, సైబరాబాద్, గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ సీఐ ఎస్.రాజశేఖర్‌ను బంగారు పతకాలతో సత్కరించి, రూ. 5వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డీసీపీ బి.బాలస్వామి, ఏసీపీ శంకర్, సొసైటీ కార్యదర్శి తీగల మోహన్‌రెడ్డి, నాయకులు సుకన్య రెడ్డి, వాసుదేవారెడ్డి, కృష్ణారెడ్డి, వెంకట్ రాంరెడ్డి, నారాయణగూడ పీఎస్ సీఐ యు.చంద్రశేఖర్, డీఐ నాగార్జున, ఎస్సైలు షఫీ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందిస్తున్న డీఐ దిలీప్‌కుమార్, ట్రాఫిక్ సీఐ రాజశేఖర్‌ను సత్కరించిన సీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు

పోలీస్ అకాడమీలో..

బండ్లగూడ: తెలంగాణ పోలీస్ అకాడమీలో రాజా బహదూర్ వెంకటరామరెడ్డి 155వ జయంతి వేడుకలను అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజా బహదూర్ వెంకటరామరెడ్డి కుటుంబ సభ్యులు, మునిమనవరాళ్లు, మునిమనవడు రుక్మిణీ రెడ్డి, అనురాధా రెడ్డి, వెంకట రమణరెడ్డితో కలిసి పోలీస్ అధికారులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అకాడమీ ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ డి.మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, సునీతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాజా బహదూర్ వెంకటరామరెడ్డి విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించిన పోలీస్ అధికారులు

జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ రోహిణి గురువారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావు, రఘునందన్ కుమార్, శ్రావణ్ కుమార్, ఉమా, ఖానీజ్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు. - సిటీబ్యూరో, ఆగస్టు 22

హైడ్రా ఏర్పాటుపై.. మేయర్‌కు ఎంఐఎం కార్పొరేటర్ల ఫిర్యాదు

సిటీబ్యూరో, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): హైడ్రాను రద్దు చేయాలంటూ ఎంఐఎం కార్పొరేటర్లు గురువారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జీహెచ్‌ఎంసీలో కమిషనర్, మేయర్ ఉండగా.. మరొక వ్యవస్థ ఎందుకని ఎంఐఎం కార్పొరేటర్లు ప్రశ్నించారు. జీహెచ్‌ఎంసీలో జీతాలు తీసుకుంటున్న డీఆర్ఎఫ్ బృందాలు వర్షాకాలం పనులపై స్పందించడం లేదని, కార్పొరేటర్లు ఫోన్ చేసినా ఎత్తడం లేదని పేర్కొన్నారు. అక్రమ ఇండ్లను తొలగించేందుకు టౌన్‌ప్లానింగ్ విభాగం ఉన్నదని వివరించారు. హైడ్రా రద్దుపై స్టాండింగ్ కమిటీలో ఈ అంశం పెట్టాలని కోరినప్పుడు ఎందుకు పెట్టలేదని మేయర్‌ను ఎంఐఎం పార్టీకి చెందిన స్టాండింగ్ కమిటీ సభ్యులు ప్రశ్నించారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

వనస్థలిపురం, ఆగస్టు 22: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటనలు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. కుషాయిగూడకు చెందిన విజయలక్ష్మి(47) బుధవారం అర్ధరాత్రి తర్వాత పెద్ద అంబర్‌పేట వద్ద రోడ్డు దాటుతుండగా.. అదే సమయంలో జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన కారు ఢీకొట్టింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదాన్ని పరిశీలించారు. నిర్లక్ష్యంగా కారు నడిపిన వనుకూరి బలరాం రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లక్ష్మారెడ్డి పాలెం వద్ద..

హయత్‌నగర్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం వద్ద మరో రోడ్డు ప్రమాదం జరిగింది. చౌటుప్పల్‌కు చెందిన ఎస్.మహేశ్ (27) బుధవారం అర్ధరాత్రి తర్వాత తన బైక్‌పై చౌటుప్పల్ వెళ్తున్నాడు. లక్ష్మారెడ్డి పాలెం వద్దకు చేరుకోగానే అతడి బైక్ అదుపుతప్పి పడిపోయాడు. అతడికి గాయాలు కావడంతో స్థానికులు హాస్పిటల్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో తల్లిని కడతేర్చిన కొడుకు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 22: మద్యం మత్తులో కొడుకు తన తల్లిని కడతేర్చిన ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన పెద్దిస్వామి, పెద్ది జయమ్మ(64) దంపతులు. వీరికి ఐదుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ సంతానం ఉన్నారు. వీరిలో పెద్ద కొడుకు వేణు (32) వివాహమైంది. అతడికి ఇద్దరు సంతానం. కొంతకాలంగా మద్యానికి బానిసైన వేణు ఇంట్లో నిత్యం భార్యతో గొడవ పడుతున్నాడు. భర్త పెట్టే వేధింపులు భరించలేక పిల్లలతో కలిసి ఆమె పుట్టింటికి వెళ్లింది. అప్పటి నుంచి వేణు తన తల్లి జయమ్మను వేధిస్తున్నాడు. బుధవారం రాత్రి మద్యం తాగి వచ్చి.. తనకు మద్యం సరిపోలేదని ఇంకా డబ్బులు కావాలని తల్లితో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఇంట్లో ఉన్న ఇనుప రాడుతో తల్లి తలపై దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో తల్లి కుప్పకూలి, చనిపోయింది. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

జర్మనీలో నర్సింగ్ విద్యకు.. టామ్‌కామ్ దరఖాస్తులు ఆహ్వానం

సిటీబ్యూరో, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): జర్మనీలో విద్యనభ్యసించేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి టామ్‌కామ్ సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. ఈ మేరకు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జర్మనీలో నర్సులకు అధిక డిమాండ్ ఉన్నదని, నర్సింగ్‌లో మూడేండ్ల ఇంటర్నేషనల్ డిగ్రీని పొందేందుకు అవకాశాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సు చేసిన వారికి నెలకు రూ.2 నుంచి 3 లక్షల వరకు జీతం ఉంటుందని వివరించారు. అభ్యర్థులు చదువుకునే సమయంలో మూడేండ్ల పాటు నెలకు రూ.లక్ష స్టైపండ్ ఉంటుందన్నారు. కాగా, అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణత పొందాలని సూచించారు. 18- 30 ఏండ్ల వయస్సు మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషలో ఆరు నెలల రెసిడెన్షియల్ శిక్షణ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 6302292450/ 7901290580లో సంప్రదించాలని కోరారు.

బాలాపూర్‌లో విద్యార్థి దారుణ హత్య

డ్రగ్స్ మత్తులో కత్తులతో స్నేహితుల దాడి

ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీసీపీ సునీతా రెడ్డి

బడంగ్‌పేట, ఆగస్టు 21: ఇంజినీరింగ్ విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మంకు చెందిన శాంతయ్య, అనిత దంపతుల కుమారుడు ప్రశాంత్ (21). శాంతయ్య బాలాపూర్‌లో ఉన్న నక్షత్ర కాలనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. నాదర్‌గుల్‌లో ఉన్న ఎంవీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంత్ ఇంజినీరింగ్ (సివిల్) రెండో సంవత్సరం వరకు చదివి మధ్యలోనే ఆపేశాడు. గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రశాంత్ సహా నాలుగురు స్నేహితులు కలిసి బాలాపూర్ గణేశ్ చౌక్ వద్దనున్న మండి @ 37 బిర్యానీ సెంటర్ దగ్గరకు వచ్చారు. గేటు లోపల ఉన్న పాన్ షాప్ వద్ద వీరు సిగరేటు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ నలుగురిలో ఒక వ్యక్తి కత్తితో దాడిచేసి ప్రశాంత్‌ను హత్య చేశాడు. ఆ తర్వాత ముగ్గురు నిందితులు కలిసి ఒకే బైక్‌పై పారిపోయారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు బాలాపూర్ పోలీసులకు సమాచారమిచ్చారు. మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ భూపతి ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌తో తనిఖీలు చేయించారు. నలుగురు స్నేహితులు కలిసి అక్కడికి వచ్చారని, సిగరేట్ తీసుకునే వద్ద గొడవ జరిగినట్లు డీసీపీ పేర్కొన్నారు. హత్య తర్వాత ముగ్గురు కలిసి ఒకే బైక్‌పై పారిపోయారని తెలిపారు.

ప్రశాంత్ హత్యలో అనుమానాలెన్నో..

బాలాపూర్ గణేశ్ చౌక్ సమీపంలో ఉన్న మండి @ 37 వద్ద జరిగిన ప్రశాంత్ హత్య ఎన్నో అనుమానాలకు తావిస్తున్నది. గంజాయి మత్తులో హత్య చేశారని కొంత మంది భావిస్తే.. మరి కొందరు మాత్రం.. ఎన్ఎస్‌యూ ఎన్నికల నేపథ్యంలో వీరి మధ్యన తలెత్తిన విభేదాల కారణంగానే హత్య జరిగి ఉంటుందని చెబుతున్నారు. ప్రశాంత్ ఇంజినీరింగ్ విద్యను మధ్యలోనే ఆపేశాడని తెలిసింది. ఇటీవల ఎన్ఎస్‌యూ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అతడు పాల్గొంటున్నట్లు స్థానికులు చెప్పారు. ప్రశాంత్‌ను హత్య చేసిన నిందితులు కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్య చేసిన ముగ్గురు వ్యక్తులు మాత్రం ఎప్పుడు గంజాయి మత్తులో ఉంటారని స్థానికులు చెబుతున్నారు. పాత బస్తీ దగ్గరలోనే ఉండటంతో గంజాయి విచ్చిలవిడిగా లభిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు.

కొండాపూర్‌లో వ్యభిచార గృహంపై దాడి

శేరిలింగంపల్లి, ఆగస్టు 22: విదేశీ యువతులతో ఓ సర్వీస్ అపార్టుమెంట్‌లో కొనసాగుతున్న వ్యభిచార గృహంపై యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బృందం, పోలీసులు దాడులు చేశారు. నిర్వాహకుడితో పాటు ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. 17 మంది విదేశీ యువతులను అదుపులోకి తీసుకొని స్టేట్ హోంకు తరలించారు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్ కథనం ప్రకారం.. కుకట్‌పల్లి కైత్లాపూర్‌కు చెందిన శివకుమార్ కొండాపూర్ ప్రొఫెసర్స్ కాలనీలోని ఓ సర్వీస్ అపార్టుమెంట్‌ను అద్దెకు తీసుకున్నాడు. అక్కడ వివిధ దేశాలకు చెందిన యువతులతో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు.. బుధవారం రాత్రి గచ్చిబౌలి పోలీసులు, ఏహెచ్‌టీయూ బృందం కలిసి ఆ వ్యభిచార గృహంపై దాడులు నిర్వహించారు. నిర్వాహకుడైన శివకుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు.. ఇద్దరు విటులు నాగ రాకేశ్, అహ్మద్‌కు నోటీసులు జారీ చేశారు. ఘటనా స్థలంలో నగదు, 4 సెల్‌ఫోన్లు, 25 హెచ్‌ఐవీ కిట్లు, 3 సెక్స్‌టాయ్స్, హుక్కాపాట్, ఓ ల్యాప్‌టాప్‌తో పాటు పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. కెన్యాకు చెందిన 14 మంది, ఉగాండాకు చెందిన ఇద్దరు యువతులు, టాంజేనియాకు చెందిన ఓ యువతి.. మొత్తం 17 మందిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేట్‌హోంకు తరలించారు. కాగా, విజిటింగ్ వీసాపై వచ్చిన సదరు విదేశీ యువతులకు నెల రోజులుగా విలాసవంతమైన సౌకర్యాలు కల్పిస్తూ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. లోకాంటో వెబ్‌సైట్‌లో విదేశీ యువతుల ఫొటోలు పెట్టి విటులను ఆకర్షించి వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నగరంతో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లోనూ వీరితో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

నకిలీ ఔషధాల తయారీదారులపై డీసీపీ కొరడా

ఘరానా నేరగాడి అరెస్ట్



సిటీబ్యూరో, ఆగస్టు 22 (నమస్తే తెలంగాణ): నకిలీ మందులు తయారు చేస్తూ.. తప్పించుకు తిరుగుతున్న ఘరానా నేరస్తుడిని డీసీపీ అధికారులు పోలీసుల సహకారంతో అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీసీపీ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం.. నకిలీ ఔషధాలు తయారు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న పి.లక్ష్మీనర్సయ్యపై రాష్ట్రంలోని పలు చోట్ల నాన్ బెయిలెబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ మందుల తయారీ కేసుల్లో సదరు నిందితుడు మోస్ట్ వాంటెండ్ లిస్టులో ఉన్నాడు. గత కొంత కాలంగా తప్పించుకు తిరుగుతున్న లక్ష్మీనర్సయ్యను నిజామాబాద్ డీసీపీ అధికారులు స్థానిక పోలీసుల సహకారంతో కాచిగూడలోని ఒక లాడ్జిలో అరెస్టు చేశారు. అనంతరం కామారెడ్డిలోని జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుడిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారు. గత కొన్ని సంవత్సరాలుగా నిందితుడు నకిలీ మందులు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. దీనిపై దృష్టిపెట్టిన డీసీపీ అధికారులు లక్ష్మీనర్సయ్యపై కేసులు నమోదు చేశారు. నిందితుడిపై రాష్ట్ర వ్యాప్తంగా 15 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్క నిజామాబాద్‌లోనే 9 కేసులు పెండింగ్‌లో ఉండగా.. ఆర్మూర్‌లో 3, నల్గొండలో 2, కామారెడ్డిలో ఒక కేసు పెండింగ్‌లో ఉన్నాయి. డీసీపీ అధికారుల నుంచి తప్పించుకు తిరుగుతున్న అతడిని.. ఏపీలోని ప్రొద్దుటూరు నుంచి ట్రాక్ చేస్తూ కాచిగూడలోని ఓ లాడ్జిలో ఉన్నాడని గుర్తించి అరెస్టు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546.
NT-331717

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-332623

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083.
NT-331709

PLOT FOR SALE

★DTCP & RERA Approved Villa Plot జస్ట్ 6 లక్షలు మాత్రమే నియర్ యాదాద్రి ఆలేరు కొలనుపాక రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. 6304274859.
NT-339543

★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142.
NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027.
NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299.
NT-339550

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826.
NT-325791

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567.
NT-336704

★శ్రీశైలం హైవేకి రియల్ బూమ్ వచ్చింది... తక్కువ ధరలో వున్నప్పుడే ప్లాట్స్ కొనండి... కోటీశ్వరులు కండి. మహేశ్వరం, ముచ్చర్ల, కందుకూర్‌లో ప్లాట్స్, విల్లాస్, ఇండ్లు అమ్మబడును. Cont: 8008091512.
NT-332631

PLOT FOR SALE

★విజయవాడ హైవే ఫేసింగ్, చౌటుప్పల్, RRR దగ్గర HMDA 17,500/- గజం, DTCP 8,500/- గజం మరియు ఫార్మ్‌ల్యాండ్స్ 121 గజాలు 6 లక్షలు మాత్రమే. ఫోన్: 8688114785.
NT-331727

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322.
NT-336701

WANTED

★స్త్రీ/పు॥లు సెక్యూరిటీ గార్డ్, ASO, Qly: 10th-డిగ్రీ, 8 గంటలు, జీతం: 25 to 35 వేలు, Ex సర్వీస్‌మెన్ 8 గంటలు, జీతం: 30 వేలు, హౌస్‌కీపింగ్ 12 వేలు-15 వేలు All ఏరియాస్. Ph: 9030121804.
NT-339549

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-AII

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777.
NT-336703

CHANGE OF NAME

★I, RITHI ANAND, R/o. F.No. 502, F-Block, Satellite Township, Pipeline Road, Jeedimetla, Suchitra Junction, Cyberabad, Medchal, Hyderabad-500 067, TS. Changed My Name as RITHI MENON, W/o. Ayyappan Anand Kumar.
NT-336760

★I, N CHANDRASHEKAR, S/o. N Narayana, R/o. H.No. 4-32-1394/2/P-36, 1st Floor, GSR Nagar, Near Last Bus Stop, Phase-2, Allwyn Colony, Kukatpally, Medchal-Malkajgiri, Telangana-500 072. Changed My Name as NAGARALA CHANDRASHEKAR SAGAR, S/o. Nagarala Narayana Sagar.
NT-331752

★I, SAKKU PRABHU RATNAKAR, D/o. Ratnakar Prabhu, R/o. 3-2-373, Chapal Bazar, Himayathnagar, Hyd., has Changed My Name as SAKKU PRABHU. I am also known to all as SAKKU PRABHU as per My Aadhar details.
NT-332634

★I, KOSETTY SAKETH, S/o. Kosetty Sirisha, R/o. # 1-2-410/1/1, Domalguda, Musheerabad, Hyderabad-500 029, T.S. My Aadhaar Card No. 4063 6400 9409 My Name was mentioned KOSETTY SAKETH, S/o. Kosetty Srinivas, My Passport No. R3119474 KOSETTY SAKETH, S/o. Kosetty Sirisha is My New Name and My S.S.C. Memo (Roll No. 4115968) My Name as mentioned KOSETTY SAKETH, S/o. Kosetty Swapna is My Old Name, both the Names are same this is true.
NT-000000

★I, KOSETTY SHREYA, D/o. Kosetty Srinivas, R/o. # 1-2-410/1/1, Domalguda, Musheerabad, Hyderaba-500 029, T.S. I request My Name was Aadhaar Card No. 6958 9575 2360 My New Name was KOSETTY SHREYA, D/o. Kosetty Srinivas and My S.S.C. Memo (Roll No. 20180110) KOSHETTY SHREYA, D/o. Koshetty Srinivas, both the Names are same this is fact.
NT-000000

★I, KOSETTY SHREYA, D/o. Kosetty Sirisha, R/o. # 1-2-410/1/1, Domalguda, Musheerabad, Hyderaba-500 029, T.S. My Aadhaar Card No. 6958 9575 2360 My New Name was KOSETTY SHREYA, D/o. Kosetty Srinivas, My Passport No. R2087800 KOSETTY SHREYA, D/o. Kosetty Sirisha and My S.S.C. Memo (Roll No. 20180110) My Name as mentioned KOSHETTY SHREYA, D/o. Koshetty Sirisha, both the Names are same this is true.
NT-000000

★SYED AZIZA, W/o. Syed Imdadullah, R/o. 7-8-310, New Gollagudem, Kothagudem, Khammam, Telengana, have Changed My Name from MOHAMMAD AZEEZA to SYED AZIZA vide affidavit Dated 21/08/2024, sworm before Notary.
NT-336760

LOST

★I Smt. GOUDICHARLA VIJAYALAXMI, D/o. Goudicharla Maisaiah, R/o. H.No. 1-2-56/64, Talla Basthi, Domalguda, Himayathnagar, Hyd-029. I have Lost My Original Sale Deed vide Document No. 487/1978 at R.O. Hyderabad and Original Sale Deed vide Document No. 2958/2019, while I was travelling in Auto from Domalguda to Himayathnagar. If found, Call: 9908652158.
NT-332633

★I, TENNETI VENKATA SANTOSHI HARISH KUMAR, S/o. TVS Prasad, R/o.1-7-578/3, Flat No. 101C, Maheshwari Heights, Ramnagar, Hyd. I Lost My Original Link Document No. 3306/2007 while shifting house. If found, Call: 9949962477.
NT-98266

★I, T.AMAR SINGH, S/o. Late T.Ganesh Lal, R/o. H.No. 1-8-282, Soap Factory Lane, Street No. 10, Chikkadpally, Hyderabad-20, Telangana State have Lost My Original Registered Sale Deed Document bearing No. 1896 of 2016, Dated 19-05-2016 under SRO, Chikkadpally while travelling from Chikkadpally to Himayathnagar. If anybody found, please Call: 9603826283.
NT-98271

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమ